
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 10 మే 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పారిశుధ్య నిర్వహణకు సహకరించాలి : కమిషనర్

ప్రజాశక్తి-నెల్లూరు :క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యాచరణలో భాగంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక 43, 47వ డివిజన్‌లోని కోటమిట్ట శానిటేషన్ మస్టర్ పాయింట్ ను కమిషనర్ తనిఖీ చేశారు. డివిజన్ పరిధిలోని జెండా వీధి, పెద్ద బజార్, ఖుద్దుస్ నగర్, పరమేశ్వరి నగర్, మూలాపేట తదితర ప్రాంతాల్లో పర్యటించి శానిటేషన్ సిబ్బంది హాజరును కమిషనర్ పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా డివిజనుల్లో జరుగుతున్న చెత్త సేకరణ పనులను కమిషనర్ పర్యవేక్షించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ చెత్త సేకరణ యూజర్ చార్జీలను ప్రతిఒక్కరూ బాధ్యతగా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, సూపర్వైజర్లు, సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.



శత్రువులు.. మిత్రులయ్యారు..!

టిడిపి నేతలతో మేకపాటి భేటీ - మారుతోన్న ఉదయగిరి రాజకీయం

ఉదయగిరి రాజకీయం రోజు రోజుకు ఆసక్తిగా మారుతోంది. ఇటీవల వైసిపి నుంచి బహిష్కరణకు గురైన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. ఆయన టిడిపిలోకి వెళుతారని ప్రచారం సాగుతోన్న వేళ ఆపార్టీ నేతలతో నేరుగా వెళ్లి కలుస్తున్నారు. మంగళవారం దుత్త లూరులో మాజీ ఎంఎల్ఎ రాజకీయ ప్రత్యర్థి కంభం విజయ రామిరెడ్డిని కలిశారు. ఎన్నో ఏళ్లుగా శత్రువులుగా ఉన్న వీరిద్దరు మిత్రులుగా మారడంతో నియోజకవర్గంలో ఆసక్తిగా మారింది...

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాలు శాశ్వత మిత్రులు, శత్రువులుండరు. మారుతోన్న రాజకీయ పరిణామాల్లో అటు ,ఇటు సాగిపోతున్నారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని వైసిపి తొలగించిన వెంటనే అందరూ నేతలు ఉదయగిరి టికెట్ కోసం క్యూ కడుతున్నారు. ఇప్పటికే ఐదుగురు నేతలు మాదంటే మాది అంటున్నారు. మెట్టుకూరు ధనుంజయరెడ్డి, మెట్టుకూరు చిరంజీవిరెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డితోపాటు మేకపాటి కుటుంబం నుంచి గట్టి పోటీ ఉంది. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి రాజకీయ భవిష్యత్తుపై అనేక అనుమనాలున్నాయి. ఆయన టిడిపిలోకి వెళుతారని ప్రచారం సాగుతోంది. టికెట్ ఇచ్చే అవకాశాలు లేకున్నా మరెదైనా అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఇది ఇప్పటి వరకు కేవలం ప్రచారం మాత్రమేనని అందరూ అనుకున్నారు. మంగళవారం తొలిసారి చంద్రశేఖర్‌రెడ్డి తన చిరకాల రాజకీయ ప్రత్యర్థి, కంభం విజయ రామిరెడ్డిని ఆయన స్వగ్రామం దుత్తలూరు వెళ్లి కలిశారు. అందరూ టిడిపి నేతలు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అందరు పేరు పేరునా పరిచయం చేసుకున్నారు. పరిణామాలు మేకపాటి రాజకీయ భవిష్యత్తును తెలియజేస్తుంది. నియోజకవర్గంలో నాలుగుసార్లు ఎంఎల్ఏగా గెలిచి, మంచి పలుకుబడి ఉన్న చంద్రశేఖర్‌రెడ్డికి నియోజకవర్గంలో అందిరితో మంచి పరిచయాలున్నాయి. టిడిపి నేతలు ఆయనకు తెలిసిందే. తరువాత నియోజకవర్గం అంతా తిరిగి టిడిపి నేతలను కలుస్తారని తెలుస్తోంది.ఉదయగిరి మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావుకు చంద్రశేఖర్‌రెడ్డితో వచ్చిపడే భగ్గుమంటుంది. నిన్న, మొన్నటి వరకు ఒకరి పై ఒకరు విమర్శలు చేసుకోవడంతోపాటు, చాలెంజ్‌లు విసురుకున్నారు. ఇప్పుడు ఒక్కసారిగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. నేడో, రేపో బొల్లినేనితో కూడా మేకపాటి భేటీ అవుతారని తెలుస్తోంది. ప్రస్తుతం టిడిపి నుంచి ఎక్కువ మంది కనిపిస్తున్నారు. మాజీ ఎంఎల్ఎ బొల్లినేని రామారావు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, ఎస్ఆర్ఐ సురేష్, చెంచలబాబుయాదవ్, కావ్య కృష్ణారెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. టిడిపి అధిష్టానం ఎవరికి ప్రాధాన్యత ఇస్తుందో చూడాలి.



కంభం విజయరామిరెడ్డితో భేటీ అయిన ఎంఎల్ఎ చంద్రశేఖర్‌రెడ్డి



'ఈబస్' టెక్నాలజీతో కేన్సర్ నిర్ధారణ

ప్రజాశక్తి-నెల్లూరు :మెడికవర్ ఆస్పత్రిలో "ఈబస్ "విధానం ద్వారా తొలి సారిగా 57 ఏళ్ల వ్యక్తికి లంగ్ క్యాన్సర్ ను స్పాట్లోనే నిర్ధారించి ఉచితంగా చికిత్స చేస్తున్నట్టు ప్రముఖ పలమనాలజిస్ట్ డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి తెలిపారు. విదేశాల్లో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీలో శిక్షణ పొంది స్పాట్ లోనే నిర్ధారించినట్లు పేర్కొన్నారు. స్థానిక మెడికవర్ వైద్యశాలల్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక పరికరానికి సంబంధించిన పనివి ధానాన్ని వివరించారు. మెడికవర్ హాస్పిటల్ సెంట్రర్ హెడ్ డాక్టర్ గణేష్ మాట్లాడారు. వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర రెడ్డి, పల్మ నాలజిస్ట్ డాక్టర్ సుస్మితా రెడ్డి, అనస్తీ షియా డాక్టర్ రంగనాద్, సిబ్బందికి, తనను ప్రోత్సహిస్తూ సహకరించిన మెడికవర్ మేనేజ్మెంట్ వారికి డాక్టర్ కౌశిక్ రెడ్డి కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి..!

ప్రజాశక్తి-నెల్లూరు : నగర పాలక సంస్థ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక మాగుంట లే అవుట్ డి మార్ట్ ప్రాంతంలో స్థానికుల ఆధ్వర్యంలో సెల్ ఫోన్ టవర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసన శిబిరాన్ని సందర్శించారు.స్థానిక కార్పొరేటర్ మొయిళ్ల గౌరీ, నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమానికి పెద్దపీట

నెల్లూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే ఆర్యవైశ్యుల సంక్షేమం జరుగుతుందని నుడా చైర్మన్ ముక్కాలా ద్వారకానాథ్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి పదవులతోపాటు ప్రభుత్వపరంగా ఆర్యవైశ్య సంఘీయులకు పెద్దపీట వేసిందన్నారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా నేతలు శిలా సురేష్, కోటా సూర్యనారాయణ , సరాబు సుబ్రహ్మణ్యం, కళ్యాణి, సెక్రటరీ శ్రీరామ్ సురేష్, ప్రాజెక్ట్ చైర్మన్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు జి పద్మప్రియ, మేడా కామేశ్వరరావు ఉన్నారు

'జగనన్నకు చెబుదాం' ద్వారా

నేరుగా సిఎం దృష్టికి ప్రజా సమస్యలు

కలెక్టర్ ఎం హరినారాయణన్

నెల్లూరు :ప్రజలు నేరుగా సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లడానికి డానికి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి వర్చువల్ విధానంలో ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కలెక్టర్ ఎం హరినారాయణన్,ఎస్‌పి కె. తిరుమలేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, అడిషనల్ ఎస్‌పి హిమవతి, జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు. డిఆర్‌ఒ వెంకటనారాయణమ్మ, డి ఆర్ డి ఎ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, వెంకట దాసు, డీఎంహెచ్వో పెంచలయ్య, డిపిఓ సుస్మిత, జెడ్‌పి సిఇఒ చిరంజీవి, డిఇఒ గంగాభవాని పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లిలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్‌లో వీక్షించారు. ఎంపిపి పొనుగోటి మౌనిక, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్‌తో పాటు మండల స్థాయి అధికారులు, వైసిపి నాయకులు ఇంటూరి హరిబాబు, పరిటాల వీరాస్వామి, నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

బుచ్చిరెడ్డిపాళెం : అంగన్‌వాడీలు, ఆయాలు, కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం బుచ్చిరెడ్డిపాళెం మండలం, దామర మడుగు, పల్లిపాళెం గ్రామంలో అంగన్‌వాడీ ఆయాలకు రెండు రోజులు పాటు రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో మహిళలు పిల్లలకు పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో అంగన్వాడీ కేంద్రాలను 1972 ప్రారంభిం చారన్నారు. అప్పటినుంచి ఈ కేంద్రాల్లో ఆయాలు, టీచర్లు గ్రామాల్లో భాగమై మహిళలకు పౌష్టికాహారం అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఈపథకంకి నిధులు తగ్గించడంతో ఇంకా గ్రామీణ నిరుపేదలను మహిళలు, పిల్లలో రక్తహీనత కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం వీళ్ల న్యాయమైన కోరికలను నెరవేర్చాలని కోరారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెహనాబేగం, సుజాతమ్మ, నెల్లూరు నగర సిఐటియు కార్యదర్శి జి.నాగేశ్వరరావు, బుచ్చిరెడ్డిపాళెం మండల సిఐటియు కార్యదర్శి చల్ల కొలుసు మల్లికార్జున, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎల్‌వి శేషమ్మ ఉన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

21న ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలు..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ఈ నెల 21న నెల్లూరు నగరంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, అందులో భాగంగా కార్యక్రమ నిర్వహణ, స్థల పరిశీలన తదితర అంశాలపై నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పలు అంశాలపై నేతలకు సూచనలు జారీ చేశారు. సమావేశంలో కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, తాళ్లపాక అనురాధ, రాజా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేతన సమస్యను పరిష్కరించండి ..

ప్రజాశక్తి-నెల్లూరు : జనవనరుల శాఖలో పనిచేస్తున్న పోరుగు సేవ ఉద్యోగులు, లస్కర్లుకు ప్రభుత్వం గడిచిన 23 నెలల నుంచి జీతాలు అందజేయడం లేదని, ప్రభుత్వం స్పందించి తమకు వెంటనే వేతనాలు అందజేసి ఆదుకోవాలంటూ ఉద్యోగులు డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని జలవనరుల శాఖ కార్యాలయ ఆవరణంలో పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలంటూ పోరుగు సేవ ఉద్యోగులు , లస్కర్లు ధర్నా చేపట్టారు. ఉద్యోగులు మాట్లాడుతూ దాదాపు 23 నెలల నుండి జీతాలు అందక కుటుంబమును అప్పులు చేసి గడుపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వేతనాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

యాప్‌పై అవగాహన

తోటపల్లిగూడూరు :లోకోస్ యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వైఎస్ఆర్ కెపి ఎపిఎం ముసునూరు శైలజ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సంఘమిత్ర కార్యాలయంలో లోకోస్ యాప్ పై శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.మండల సమాఖ్య ప్రెసిడెంట్ దేవసేన, సీసీలు మణి, సరోజ రమణయ్య, రవీంద్ర, అనిత, విఒఎలు, విఒ అధ్యక్షులు పాల్గొన్నారు.

వాలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వాలం టీర్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్ మంగళవారం తెలిపారు. నూకవరం, పోలినేనిచెరువు, బడేవారిపాలెం, అయ్యవారిపల్లె గ్రామాల్లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. ఈ నెల 15వ తేదిలోపు అర్హులైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందన్నారు. 18న ఇంటర్వ్యూలు జరుగుతాయని పేర్కొన్నారు.

పందులను దూర ప్రాంతాలకు తరలించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక16 డివిజన్ పరిధిలోని గుర్రాల మడుగు సంఘం ప్రాంతంలో పందులు వీరవిహారం చేస్తున్నాయని, కార్పోరేషన్ అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సిపిఎం నగర నాయకులు ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పందుల వల్ల ఈ ప్రాంతంలో నివసిస్తున్నటు వంటి వారి ఇళ్లల్లో దూరి కరవడం కూడా జరిగిందన్నారు. ఇప్పటికే నేలమట్టం అయ్యే పరిస్థితికి వచ్చాయని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే ఈ పందుల్ని పట్టుకోవాలన్నారు.

గృహాలు నిర్మించుకోవాలి

ప్రజాశక్తి- వలేటివారిపాలెం :ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అయ్యవారిపల్లె సచివాలయ పరిధిలోని అయ్యవారిపల్లె, అమ్మపాలెం, బంగారక్కపాలెం గ్రామాల్లోని లబ్దిదారులకు మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. జగనన్న లేఅవుట్లలోని లబ్దిదారులకు గృహాలు నిర్మించుకోవచ్చని ఎంపిడిఒ షేక్ రఫీక్‌అహ్మద్ తెలిపారు. అమ్మపాలెం, బంగారక్కపాలెం గ్రామాల్లో 81, అయ్యవారిపల్లెలో 29 గృహాలు మంజూరైనట్లు వివరించారు. లబ్దిదారులకు గృహాలు నిర్మించుకోవాలని కోరారు. తహశీల్దార్ సుందరమ్మ, ఆర్ఐ కుంచాల నరసయ్య, సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు, శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యం ఉన్నారు.

ఘనంగా హోమం

ప్రజాశక్తి -కందుకూరు :కనిగిరి రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలో శ్రీ దక్షణాభిముఖ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ఈనెల 5వ తేదీ నుంచి శ్రీరామ కోటి జప విశేష హోమం జరుగుతుందని నిర్వాహకులు దేవకి హరినాథ్ బాబు తెలిపారు. ఈ హోమం 108 రోజులు పాటు జరగనుందన్నారు.

సిలికా దోపిడీ మేం చూపిస్తాం..!

-రూ.కోట్లు మింగుతుంటే కళ్లుమూసుకుంటారా
-మైనింగ్ అధికారులపై 'సోమిరెడ్డి' ఆగ్రహం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : సిలికా దోపిడీ జరిగిందని తాము చెబుతుంటే విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్ అధికారులు వైసిపి నేతల అడుగులకు మడుగులొత్తుతున్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాల యంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. చిల్లకూరులో జరిగిన "దోపిడీ నిరూపించేందుకు మేం సిద్ధం...మీ నిజాయతీని నిరూపించుకునేందుకు మీరు సిద్ధమా." అని ..మైనింగ్ శాఖ డైరెక్టర్ వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. చిల్లకూరు, కోట మండలాల్లో లభించే అరుదైన ఖనిజం సిలికా ఇది దేశంలో ఎక్కడా దొరకదన్నారు. ఇక్కడ 76 మంది లీజుదారులున్నారంటే నలుగురు వ్యక్తులు దీనిని నడుపుకుంటు న్నారన్నారు. వారికి ప్రభుత్వం ఇచ్చిన లీజులు పత్రాలతో పొట్లాలు కట్టుకోవడానికా అని ప్రశ్నించారు. లోటస్ పాండ్‌కు ప్రతినెలా టన్ను సిలికానుకు రూ.100 చెల్లించాలన్నారు. దోపిడీ దారులు రూ.1485కి అమ్ముకుంటారన్నారు. అధికారిక లెక్కల్లో మాత్రం రూ.700గా చూపుతారన్నారు. అనధికారికంగా సొనకాలు వలతో పాటు సుమారు 200 నుంచి 300 ఎకరాల పేదల భూముల్లోనూ టన్నుకు రూ.30 ఇచ్చి సిలికా దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవామన ఎంటర్ ప్రైజెస్, శ్రీ వామన ఫ్యూచర్ జనరల్ ప్రయివేటు లిమిటెడ్, గామా మైన్స్ ప్రయివేటు లిమిటెడ్, శ్రీ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ సంస్థలే మొత్తం వ్యాపారం చేస్తున్నారన్నారు. వైసిపిలోని పెద్ద రెడ్ల కంపెనీలన్నారు. ఇప్పుడు వైసీపీ పాలనలో వారి బినామీలు బ్రిటిష్ పాలకులను మించి పోయారని, లీజుదారుడికి టన్నుకు కేవలం రూ.100 మాత్రమే ఇచ్చి వాళ్లు రూ.1485 దోచుకుంటున్నారన్నారు. సిలికాను అక్రమంగా ఎత్తేసిన ప్రభుత్వ భూముల వివరాలు మీకిస్తాం..ఆ అక్రమ మైనింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకునే ధైర్యముందా అని ప్రశ్నించారు.



మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సిఐటియు జెండాను ఆవిష్కరించిన దృశ్యం

సిఐటియు జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని కలవళ్ల గ్రామంలో సిఐటియు జెండాను మంగళవారం ఆవిష్కరించారు. మేడే సందర్భాన్ని పురస్కరించుకొని మండల విఆర్‌ఎల సంఘం నాయకులు ఎస్‌కె మీరాసా జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు జివిబి కుమార్ పాల్గొని మాటాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాగించుకున్న హక్కులను హరించివేస్తుందని విమర్శిం చారు. ఆ హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. వ్యవసాయ, సిఐటియు, భవన నిర్మాణ కార్మిక సంఘాల నాయకులు డిఎం రాయుడు, ఎస్‌డి గౌస్‌బాష, గుడిపూడి శివరామయ్య, దాసరి ఏడుకొండలు, పోటకరి మాల్యాద్రి, ఎం బాలబ్రహ్మయ్య, దుగ్గిరాల శివ రామయ్య, అంగన్‌వాడీ ఆయా కోటమ్మ పాల్గొన్నారు.

వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

ఉలవపాడు :వేసవి శిక్షణా తరగతులలో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో మంగళవారం విద్యార్థులతో ముందుగా నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, విజ్ఞాన పుస్తకాలు, జనరల్ నాలెడ్జ్ మొదలగు పుస్తకాలు చదివించారు. చివరగా వారితో మానసిక ఆరోగ్యం కోసం 100 మీటర్ల పరుగు పందెం నిర్వహించారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

గుడ్లూరు : గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు వైద్య పరీక్షలను డాక్టర్ మారుతి రావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ పథకం కింద గర్భిణులందరికీ ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిం చారు. కావలి పట్టణానికి చెందిన గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ గర్భిణులను పరీక్షించి రక్తహీనత ఉన్నవారిని కందుకూరు ఏరియా వైద్యశాలకు పంపించారు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు.

పేదలకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు :షిరిడి సాయి సేవా సమితి మిత్ర బందం దాతలు వాసు, కష్ణ, చలంచర్ల సుబ్బారావుల సహకారంతో పట్టణ శివారులో నివసిస్తున్న పేదలకు అన్నదాన పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లడారు. ఎఎంసీ మాజీ వైస్ చైర్మన్ మురారిశెట్టి వెంకట సుబ్బారావు, శ్రీ రామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు ఉన్నారు.

భోజన ప్యాకెట్లు అందజేత

ప్రజాశక్తి -కందుకూరు :స్థానిక శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం చలువాది సుధాకర్, అనూష దంపతుల కుమారుడు, వెంకట మదుల సోదరుడైన వెంకట నాగ నిర్విన్ గుప్తా పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యుల సహకారంతో పట్టణంలోని పేదలకు భోజనం ప్యాకెట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఉన్న పిల్లలకు అల్పాహారం అందజేశారు. సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు ఉన్నారు.

ప్రజల గోడు వినండి : టిడిపి

నెల్లూరు : రూరల్ నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన సమయంలో సమస్యలను విని పరిష్కరించాలన్నారు. మంగళవారం రూరల్ ఎంఎల్‌ఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి జిల్లా నేతలు తాటి వెంకటేశ్వర్లు కార్పొరేటర్ మురారి, బద్దెపూడి గిరి మాదిగ, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, షంషుద్దీన్, విజయ్ కుమార్, రియాజ్, జయవర్ధన్, మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ గుండాల మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

'పది' విద్యార్థులకు నగదు బహుమతులు


ప్రజాశక్తి -కందుకూరు :స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో 1973-74 విద్యా సంవత్సరంలో 'పది' చదివిన పూర్వ విద్యార్థుల మిత్ర బందం 2023 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యా ర్థులకు మంగళవారం నగదు బహుమతులు అందజేసింది. బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన కె గుణ శేఖర్ రెడ్డికి రూ.10, 000లు ద్వితీయ స్థానం పొందిన పి భరత్‌కు రూ.5, 000లు అందజేశారు. బాలికలలో ప్రథమ స్థానం పొందిన ఉప్పుగుండూరి వెంకట లక్ష్మి స్వాతికి రూ.10, 000లు ద్వితీయ స్థానం పొందిన ఇద్దరు బాలికలు ఎస్‌కె అర్షియాజ్, కుంచనపల్లి భవ్యశ్రీలకు చెరి రూ.2500 చొప్పున అందజేశారు. బాలురపాఠశాల హెచ్‌ఎం ద్రోణాదుల అనురాధ, బాలికల పాఠశాల హెచ్ఎం కుంభా ద్వారకారాణి, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఎస్‌కె సంధాని, మంచిరాజు మురళీ, ముచెల్లి ఉమా మహేశ్వరరావు, దోనవల్లి రమేష్, ఏకాంబరం సత్యనారాయణ, ఉరిమి వెంకట సుబ్బారావు, షేక్ ముష్టాక్ అహ్మద్ ఉన్నారు.



ఎస్‌సి వర్గీకరణలో మోసం చేయొద్దు..!

ప్రజాశక్తి-నెల్లూరుప్రతినిధి : ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత విషయంలో బిఎస్‌పి మౌనం మాదిగలను మోసం చేయడమేనని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఎంఆర్‌సిఎస్ జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ విమర్శించారు. ఎస్‌సి వర్గీకరణ విషయంలో నిర్లక్ష్యం చేయడంపై బిఎస్‌పి అధినేత్రి మాయావతి తీరు పై ఎంఆర్‌పిఎస్ అధినేతలు ఆగ్రహం వక్తం చేశారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు పోరాటం చేస్తున్నా ఈనెల 7న హైదరాబాద్‌కు వచ్చే తరుణంలో మందకృష్ణ మాదిగ స్పందించి మాయావతికి బహిరంగ లేక రాసి తమ జాతి బిడ్డగా ఎస్సీ వర్గీకరణకు మీ మద్దతు తెలపండి. బిఎస్‌పితో ఎంఎస్‌పి కలిసి పనిచేస్తుందని తెలిపిన వర్గీకరణ పై స్పందించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ దేశంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతా ఉంటే నేడు సామాజిక న్యాయమైన డిమాండ్‌కు బిఎస్‌పి అధినేత్రి మాయావతి ఎందుకు వర్గీకరణపై స్పందించక పోవడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో నాయకులు మంద పెంచలయ్య మాదిగ, జిల్లా కో కన్వీనర్ కోలగట్ల రమేష్ మాదిగ, సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు, తాళ్లూరి శేషయ్య మాదిగ, తాటిపర్తి అంకయ్య, నాయకులు గూడూరు వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు :ఎస్‌సి వర్గీకరణ విషయంలో జరుగుతున్న కుట్రలను మాదిగలు తిప్పికొట్టాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కో కన్వీనర్ గౌడపేరు కాంతారావు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఇక్కడ మాట్లాడారు. కొంత మంది వ్యతిరేక శక్తులు బిఎస్‌పిలో పనిచేస్తూ వర్గీకరణ ప్రక్రియను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది మాదిగలకు ద్రోహం చేయడమేనన్నారు. 29 ఏళ్ల నుంచి ఎంఆర్‌పిఎస్ ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాడు తుందన్నారు. ఏ నాడు వర్గీకరణ గురించి మాట్లాడని బిఎస్‌పి మాదిగలు ఎలా న్యాయం చేస్తుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో కోటయ్య మాదిగ, నరేష్, మహేంద్ర నవీన్ చింటు, స్టీవెన్ రాజా స్టాలిన్ జశ్వంత్ ప్రణయ్ ప్రీతంతేజ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరులో మాట్లాడుతున్న నాయకులు

'ప్రకాశం' పూర్వ విద్యార్థుల అపూర్వ విజయం

ప్రజాశక్తి -కందుకూరు :ఇద్దరూ పూర్వ విద్యార్థులు అపూర్వ విజయాన్ని సాధించి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఆశయాన్ని నెరవేర్చిన ఘనులయ్యారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మంగళవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2020లో ఎలక్ట్రికల్ బ్రాంచ్‌లో డిగ్రీ పొందిన అల్లూరయ్య, ప్రకాష్ ఉద్యోగాలు వేటకు వెళ్లకుండా కాలేజీ ఆశయం మేరకు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగారన్నారు. డిగ్రీ పూర్తి కాగానే వారి బంధువులు నిర్వహిస్తున్న ఎలక్ట్రికల్ ఇన్ ఫ్రా అపార్ట్ మెంట్‌లు, గెటెడ్ కమ్యూ నిటీలకు ఎలక్ట్రికల్ డిజైనింగ్ ఇచ్చే ఒప్పందాలను చేసుకోవడం ప్రారంభించారన్నారు. 30-40 కోట్లతో ప్రారంభించిన సాయి గణేష్ ఇన్‌ఫ్రా హౌసిం గ్(ఎస్‌జి ఐహెచ్) ప్రస్తుతం 100 కోట్ల టర్నో వరకు చెరువులో ఉండడం వారి కషికి తార్కాణమని రామయ్య పేర్కొన్నారు. ఉండవల్లి కన స్ట్రక్షన్ తో 7.7 కోట్ల ఒప్పందం భారీ మొత్తంగా వారు వెల్లడించారు. దాదాపు 40 సంస్థలతో చేసుకున్న ఒప్పం దాలలో అబాకస్, అపర్ణ సరే కాన్ పార్క్, సోర్ బ్లాక్స్, అపర్ణా సైబర్ లైఫ్ తదితర 30 సంస్థలన్నీ రూ. కోట్ల అంచనాలతో ఉండడం తమ కంపెనీ ఎదుగు దలలో పరిపూర్ణ విశ్వా సంతో ముదుకెళ్తున్నామని పూర్వ విద్యార్థులు వెల్లడించారని రామయ్య తెలిపారు.



అల్లూరయ్య



ప్రకాష్

ప్రకాశం విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రకాశం ఎలక్ట్రికల్ విభాగంలో అధ్యాపకులు ఇఇఇ విద్యార్థులకు విద్యతో పాటు వర్క్ షాపుల నిర్వహణ ప్రయోగాత్మక అనుభవాన్ని జోడించే తీరు తమకు తెలుసు కనుక ఎల్‌టి, హెచ్‌టిలలో ఆసక్తి ఉన్న విద్యార్థులకు తమ ఎస్‌జిఐహెచ్‌లో ఉద్యోగాలకు ఎంపిక చేసుకుంటామని అల్లూరయ్య, ప్రకాష్ హామీ ఇచ్చారని రామయ్య తెలిపారు.


క్షేమంగా ఇంటికి చేరిన ఎన్‌ఐటి విద్యార్థి

ప్రజాశక్తి -వెంకటాచలం : మండలం పాలిచర్లపాడు గ్రామానికి చెందిన ఎన్‌ఐటి విద్యార్థి బసెట్టి కళ్యాణ్ మంగళవారం క్షేమంగా మణిపూర్ నుంచి ఇంటికి చేరాడు. నెల్లూరు జిల్లా నుండి మణిపూర్ రాష్ట్రంలో ఐదుగురు ఎన్‌ఐటి విద్యనభ్యసిస్తున్నారు. మణిపూర్‌లో రెండు గిరిజన తెగల మధ్య జరిగిన విధ్వంస కాండతో ఆ రాష్ట్ర ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. దీంతో ఎన్‌ఐటి విద్యార్థులకు ఆ విద్యాసంస్థల్లో రక్షణ కల్పించిన తాగునీరు తిండి సరిగా లేక ప్రాణాలు అరిచేతుల పట్టుకొని గడిపారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ వెంటనే స్పందించి విద్యార్థులు క్షేమంగా ఇళ్లకు చేరేలా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో కళ్యాణ్ క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. ఆ విద్యార్థి కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

'పది' విద్యార్థులకు అభినందనలు

నెల్లూరు :ఈ ఏడాది పది పరీక్షల్లో ప్రతిభను కనపరిచి, మంచి మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు, జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించిన పఠాన్ ఫర్హాన్ విద్యార్థిని బాలకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి ఘనంగా సన్మానించారు. మంగళవారం 15వ డివిజన్ ప్రాంతంలోని మసీదు సెంటర్‌లో పఠాన్ ఫర్హాన్ నివాసంలో ఈ కార్యక్రమం చేపట్టారు. డివిజన్ అధ్యక్షులు కేపీ చౌదరి ప్రధాన కార్యదర్శి బషీర్ తల్లిదండ్రులైన టువంటి జాఫర్ తల్లి అయినటువంటి నజిరాను కలిసి ఘనంగా సన్మానించారు. 15 డివిజన్ అధ్యక్షులు కేపీ చౌదరి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ బషీర్ , బూత్ కన్వీనర్లు వెనుకల సురేష్ బాబు ,దివిశెట్టి సుబ్రహ్మణ్యం, పి వెంకటరమణ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు :'పది' ఫలితాలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హెచ్‌ఎం ప్రత్యేకంగా అభినందించారు. మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లి పల్లిపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఈదురు కీర్తన (567), పి. మానస (547), కె హరిత (505) మండల స్థాయిలో ప్రతిభను కన బరిచారు. హెచ్‌ఎం రూపా, ఉపాధ్యాయులు మంగళవారం విద్యార్థుల ఇళ్ళకు వెళ్లి అభినందనలు తెలిపారు. భవిష్య త్తులో మరిన్ని విజ యాలు సా ధించాలని ఆశీర్వదించారు. చంద్రశేఖర్, మోహన్, రమణ ప్రసాద్, ఫణి కుమార్, బుజ్జయ్య, ఉమా సుందరి, జయలత, పద్మజ, బుజ్జయ్య, షాహుల్, మురళి ఉన్నారు.



నెల్లూరులో..

వలేటివారిపాలెం : వలేటివారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం వారి నివాసాలకు వెళ్లి అభినందించారు. పాఠశాల స్థాయిలో వీరమోసు ఐశ్వర్య 548, రూపినేని నాగసుప్రియ 522 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయులు కమల్‌కుమార్ మాట్లాడుతూ ఇలాగే కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, వైసి బ్రహ్మయ్య, డి ఆదినారాయణ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన వైసిపి నాయకులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నూతన మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు ను ఆత్మకూరు వైసిపి నేతలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషనర్‌ని కలిసి ప్రత్యేకంగా శాలువాలు పూలమాలలతో సన్మానించారు. సన్మానించిన వారిలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ ఆధ్వర్యంలో 18వ వార్డు కౌన్సిలర్ వేలు, 16వ వార్డు ఇన్‌ఛార్జి ముజీబ్, 7వ వార్డు ఇన్‌ఛార్జి జమీర్, 9వ వార్డు ఇన్‌ఛార్జి చిన్నపరెడ్డి, హరి కిషోర్, హనీఖుద్దీన్, జమీర్, మహబూబ్ బాషా, తదితర వైసిపి నేతలు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన టిడిపి నాయకులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపాలిటీ నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన బి.నాగేశ్వరరావును మంగళవారం టిడిపి నాయకులు పూలమాలలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల చంద్ర రెడ్డి, రూరల్ మండల ప్రధాన కార్యదర్శి కేత విజయభాస్కర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షులు మాదాల మస్తాన్ నాయుడు, మాజీ కౌన్సిలర్ నాగభూషణమ్మ, సీనియర్ నాయకులు తోడేటి వెంకటయ్య, మాజీ మైనార్టీ టౌన్ అధ్యక్షులు కాజా మస్తాన్, పఠాన్ నజీరొగిరి షమీర్, సాగర్, దండు ప్రవీణ్, పెంచలయ్య, బి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-కావలి

పారామెడికల్ విద్యార్థులు రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని రోటరీ క్లబ్ 3160 డిస్ట్రిక్ట్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.మాధవరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాలలో భాగంగా స్థానిక పాతఊరులోని శ్రీ లక్ష్మి కాలేజీ అఫ్ మెడికల్ సైన్సెస్‌లో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రముఖ రియల్టర్, కావలి రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు జనిగర్ల మహేంద్ర ప్రారంభించారు. 30 మంది ఫిజ్యోథెరపీ, నర్సింగ్ విద్యార్థులు రక్తదానం చేశారు. కావలి రెడ్‌క్రాస్ కోశాధికారి కలికి శ్రీహరిరెడ్డి, రోటరీ క్లబ్ అఫ్ కావలి ప్రెసిడెంట్(ఎలక్ట్) చెన్నంశెట్టి దినేష్ తదితరులు పాల్గొన్నారు.



వీక్షిస్తున్న అధికారులు

ఆత్మకూరులో 'జగనన్నకు చెబుదాం రా'

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం వైసిపి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిన 'జగనన్నకు చెబుదాం రా' కార్యక్రమాన్ని మంగళవారం అధికారులు వీక్షించారు. ముఖ్యమంత్రి ఇవాళ ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆత్మకూరు జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఎంపిడిఒ శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. వీరితోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి శిబిరంతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపు

ప్రజాశక్తి-కొడవలూరు

వేసవి శిక్షణ శిబిరంతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని విజయా డెయిరీ డైరెక్టర్ ఇసనాక సునీల్ రెడ్డి తెలిపారు. మండలంలోని యల్లాయపాలెం గ్రంథాలయంలో మంగళవారం ఆయన వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదవడం, కథలు వినడం ద్వారా విద్యార్థులు విజ్ఞానం. పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కథలు చెప్పించడం, చిత్రలేఖనం వేయడం చేయించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి. రిసోర్స్ పర్సన్ వెలగపూడి రమేష్, వైసిపి నాయకులు పాలిచర్ల శ్రీనివా సులురెడ్డి, కేతిరెడ్డి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. కొడవలూరులో ..వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులతో బొమ్మలు గీయించడం, కథలు చెప్పించడం చేశారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ టీచర్ వెంకయ్య రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ కె.రాజేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.



సమ్మర్ క్యాంపు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక జెడ్‌పి హైస్కూల్లో మంగళవారం గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ పోస్టర్‌ను విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. హెచ్‌ఎం ఎస్‌డి.అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ గ్రంథాలయ్యలయాలు విద్య భాండాగారాలని ప్రతి విద్యార్థి తప్పక గ్రంథాలయం సందర్శించే అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, లైబ్రేరియన్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి బిట్రగుంట

బోగోలు మేజర్ పంచాయతీ కూడలిలో అమర బచ్చు ట్రస్ట్ వారి సహకారంతో మంగళవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోగోల్ బజార్ సెంటర్, రాజా వీధిలో ఉన్న సాయిబాబా గుడికి వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకొని వేసవి తాపాన్ని తీర్చేందుకు మజ్జిగను పంపిణీ చేస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆనంద్ సాగర్, వెంకయ్య, తోటపల్లి సాగర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రసాద్, కృష్ణ, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామంలో ఉన్న ద్వారకా నగర్ షిరిడి సాయిబాబా మందిరంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సాయిబాబా మందిరం వ్యవస్థాపకుడు కుట్టు బోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో నిర్వహించారు. నెల్లూరు నారాయణ హాస్పిటల్ ప్రముఖ డాక్టర్లు దొరసానమ్మ, రోహిత్, కరిష్మా డాక్టర్లు 102 మంది పేషెంట్లకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి తగు సూచనలను మందులను అందజేశారు. కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ సిబ్బంది, విఆర్‌ఒ ఎన్ కృష్ణ, గ్రామస్తులు, పేషెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కావలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావలి పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, అధికారులను ఆదేశించారు. 12వ తేదీన కావలిలో ముఖ్యమంత్రి పర్యటించనున్న నేపథ్యంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఎస్‌పి తిరుమలేశ్వర రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, ఎంఎల్‌సి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిలతో కలిసి ముందస్తు ఏర్పాట్లపై మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయ సమావేశ మందిరంలో పలు శాఖల జిల్లా అధికారులతో సమావేశమై శాఖల వారీగా చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీచేశారు. అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి, కలెక్టర్ హరినారాయణన్, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి స్థానిక జిల్లా పరిషత్



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి, ఎస్‌పి, కలెక్టర్

ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులను పరిశీలించారు. అనంతరం బహిరంగసభ ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు, ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో దశాబ్దాలుగా చుక్కల భూముల సమస్యతో బాధ పడుతున్న రైతుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి వాటి పరిష్కారానికి దారి చూపుతూ రాష్ట్ర వ్యాప్తంగా చుక్కల భూములను 22/ఎ నుండి తొలగించారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఓవరాల్ ఇన్‌ఛార్జిగా జాయింట్ కలెక్టర్ బి.కూర్మానాథ్‌కు బాధ్యతలు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి, కావలి, ఆత్మకూరు ఆర్‌డిఒలు శీనా నాయక్, కరుణకుమారి, జెడ్‌పి సిఇఒ చిరంజీవి, డిపిఒ సుస్మిత, డిటిసి చందర్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా ప్రజా రవాణా అధికారి శేషయ్య, డిఆర్‌డిఎ, డ్వామా, మెప్మా, వెంకట్రావు, రవీంద్ర, శ్రీనివాసులు, జిల్లా వెంకటేశ్వర రావు, డిఇఒ గంగాభవాని, ఆర్.డబ్ల్యు.ఎస్., పంచాయతీ రాజ్ ఎస్.ఇ.లు రంగవరప్రసాద్, అశోక్ కుమార్, కావలి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ మాధవరెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు


ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆత్మ కూరు డివిజన్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జి.వెంకట ప్రసాద్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకం కింద ప్రతి నెలా 9న గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్నామన్నారు. మంగళవారం, సంగం, మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశామని, వైద్యాధికారి డాక్టర్ కల్పన 25మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదో ఎఎన్‌ఎంలు పరిశీలించా లన్నారు. గతనెలా ఇటీవల 10కాన్పులు జరుగగా జెఎస్‌వి



మాట్లాడుతున్న డాక్టర్ వెంకటప్రసాద్

కింద తల్లుల ఖాతాల్లో నగదు జమైందన్నారు. గర్భిణుల సంరక్షణ, మాతృ మరణాలు తగ్గించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పథకంలో ఎంతమంది షుగర్, డయాబెటిస్, ఇతర రోగాలు ఎంత మంది వస్తున్నారో డేటాను అప్లోడ్ చేశామన్నారు. ఆయన వెంట సూపర్‌వైజర్ ఖాజా మొహిద్దీన్, వైద్య సిబ్బంది ఉన్నారు.



డిగ్రీ ఫలితాల్లో 'ఎంఎస్‌ఆర్' విద్యార్థుల సత్తా..

ప్రజాశక్తి-కావలి

విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీలోని ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి స్వీట్స్, బొకే అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ బిసిఎ గ్రూప్‌లో షేక్ ఫర్జానా 9.71, పి.గౌరీప్రియ 9.36, జె.వి.ఎస్.ప్రవల్లిక 9.25, ఉప్పాల లావణ్య 9.07, బిఎస్‌సి (ఎంపిసిఎస్)లో బి.మేఘన 9.47, బిఎస్‌సి (ఎంఎస్‌సిఎస్) లో ఎం.ప్రస్తుతి 9.12, బిఎస్‌సి (బిసిసిఎ) లో కే.శరణ్య 9.21, బిఎ (ఇపిసిఎ)లో బి. దీపిక 9.38, బి.కామ్ కంప్యూటర్స్ లో వై.శశి కుమార్ 9.35, వై.హేమ స్వాతి 9.18, షేక్ సల్మాబేగం 9.14 గ్రేడ్ పాయింట్స్ సాధించారని తెలిపారు. ప్రతి సంవత్సరం, ప్రతి సెమిస్టర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. విశేష అనుభవం కలిగిన అధ్యాపకులతో, మంచి ల్యాబ్‌లతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో విలువలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిరణ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ నాగేశ్వరరావు

అసంపూర్తిగా ఉన్న ఇళ్లను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సచివాలయం సిబ్బంది. వాలంటీర్లతో హౌసింగ్ సంబంధిత సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలా నిర్మాణం ఇంకా అసంపూర్తిగా ఉన్న ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని అధికారులను, సచివాలయ సిబ్బందిని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ డి.ఇ.నటరాజ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్, మున్సిపల్ ఆర్‌ఐ ఖాసీం, మెప్మాసిబ్బంది అంకయ్య, మాధవి, అలీ బేగ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జూన్ 5లోగా పనులు పూర్తిచేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జూన్ 5వ తేదీలోగా మనబడి నాడు-నేడు ఫేస్-2 పనులను పూర్తి చేయాలని ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండలంలోని మాసాపేట గంగిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలలో జరుగుతున్న మనబడి నాడు-నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా నిర్మాణం అవుతున్న అదనపు తరగతి గదులు పహరి గోడ నిర్మాణం మినహా అన్ని రకాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాడు-నేడు కమిటీ బాధ్యత తీసుకోవాలని పలు సూచనలు చేశారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరతగతిన పూర్తిచేసి టాయిలెట్ గదులు నిర్మాణం పూర్తి చేసి 20వ తేదీకి పాఠశాలల్లో పెయింటింగ్



మాట్లాడుతున్న ఎంఇఒ మస్తాన్‌వలీ

మౌలిక వసతులను పూర్తయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యా యులు నాడు-నేడు కమిటీ సభ్యులకు వాళ్ళ సూచనలు చేశారు. జూన్ 5లోగా పాఠశాలలో పెయింటింగ్ తదితర పనులు మొత్తం పూర్తి చేయాలని ఆ దిశగా ప్రధానోపాధ్యాయులు పనులను వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాడు-నేడు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చీరలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు


చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

టి.వి.ఎస్. మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కావలి పట్టణ చెరువు కట్ట వద్ద ఉన్న గిరిజన కాలనీలో గిరిజన మహిళ వయోవృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టి.వి.ఎస్.ట్రస్ట్ చైర్మన్ తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన తండ్రి తోట. వెంకట శేషయ్య జ్ఞాపకార్థం 2019 సంవత్సరం నవంబర్‌లో ఈ ట్రస్టును నెలకొల్పినట్లు తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల నుండి ట్రస్ట్ తరపున కావలిపట్టణ, పరిసర ప్రాంతాలలో తన సొంత నిధులతో నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. తన ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి దోహదం చేస్తున్న పలు స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులకు, ట్రస్ట్ సభ్యులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా నన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తోట. వెంకటేశ్వర్లు, ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి, ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కావలి డివిజన్ అధ్యక్షులు నాగిశెట్టి శ్రీనివాసరావు, జాగో స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు షేక్.జమీర్ భాషా, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్.ఖాదర్‌బీ, ట్రస్ట్ సభ్యులు గుణకల.శివయ్య, గాదిరెడ్డి. మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం..

ప్రజాశక్తి-మర్రిపాడు



నెల్లూరు - ముంబై జాతీయ రహదారి పై మర్రిపాడు కు సమీపం లో మంగళవారం తెల్లవారు జామున రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కడప నుండి నెల్లూరు వెళ్తుండగా అల్లంపాడు క్రాస్ రోడ్డు వద్ద గేదె అడ్డురావడంతో తప్పించ బోయి అదుపు తప్పి కారుబోల్తా కొట్టడంతో ముందుభాగం పూర్తిగా దెబ్బతినింది. కారులో ఉన్న బెలూన్‌లు ఓపెన్ కావడంతో ప్రయాణిస్తున్నవారు సురక్షితంగా బయట పడ్డారు.



సిరప్‌లు అందజేస్తున్న దృశ్యం

మాతాశిశుమరణాలను నివారించాలి

ప్రజాశక్తి-కావలి

ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ పథకం కింద డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో సర్వాయపాలెం పి.హెచ్.సిలో మంగళవారం గర్భిణులకు, బాలింతలకు డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ లక్ష్మీ మాధురి వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ లక్ష్మీమాధురి మాట్లాడుతూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలు పెట్టుకోకుండా వైద్యుల సలహాలు పాటించాలన్నారు. డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కె.తాతిరెడ్డి మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, రక్తహీనత లేకుండా చూచుకోవాలని, ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మ నివ్వాలని కోరారు. సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ లింగవివక్షత వుండరాదని అవగాహన కల్పించారు. డాక్టర్ రామ్ సెంటర్, విశ్వోదయ వారు ఐరన్ పొలిక్ సిరప్‌లు, కాల్సియం, విటమిన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీతమ్మ, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



60వ సారి హనుమకుమార్ రక్తదానం

ప్రజాశక్తి-కావలి

కావలి రెడ్‌క్రాస్ పాఠశాల విద్యార్థుల విభాగం జూనియర్ రెడ్ క్రాస్ కన్వీనర్, అన్నవరం శ్రీనివాసరావు సేవాసంస్థ వ్యవస్థాపకులు ఏ వి హనుమకుమార్ 60వ సారి రక్తదానం చేశారు. ఈ మంగళవారం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రక్తదానం చేసిన ఆయనను రెడ్ క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కావలి శాఖ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, రక్తకేంద్రం మేనేజర్ బిఎస్ ప్రసాద్, రక్తకేంద్రం సిబ్బంది అభినందించారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణంలోని క్రిష్టయన్ పేట 3వ లైన్‌లో ఉన్న శ్రీధర్ మల్టీస్పెషాలిటీ హస్పటల్‌లో మంగళవారం ఉదయం 10 నుంచి1 గంటలోపు పురిటి బిడ్డలకు డాక్టర్ వసుమతి వేదాంతం నేత్రాలయ హస్పటల్ చెన్నై వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాధాత్రి నేత్రలయం వారు డాక్టర్ శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ హస్పటల్ సహకారంతో పురిటి బిడ్డలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిం చినట్లు ఇండియన్ అకడమిక్ పీడియాట్రిక్స్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ సురేష్ బాబు, కావలి ఐ. యమ్. ఎ సెక్రటరీ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ప్రతినెలలో మెదటి మంగళవారం, మూడవ మంగళ వారాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున పట్టణ ప్రజలతో పాటు మండల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాలో ఉండేవారు కూడా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, రెటీనా టెక్నీషియన్ అక్షయ్, పురిటి బిడ్డల తల్లులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాలేపాటి సుబ్బానాయుడు

దళితులపై దాడులు అరికట్టాలి : టిడిపి

ప్రజాశక్తి-కావలి

దళితులపై జరుగుతున్న దాడులను, వారికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు మంగళవారం పార్టీ కార్యాలయంలో ఎస్‌సి సంఘం నాయకులతో చర్చించారు. ఎస్‌సిల అంతం వైసిపి ప్రభుత్వ ధ్యేయంగా ప్రవర్తిస్తుందన్నారు. ఇటువంటి కార్యకలాపాలను ఖండించే విధంగా టిడిపి ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, పార్ల మెంట్ ఎస్‌సిసెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, జిల్లా ఎస్‌సిసెల్ అధికార ప్రతి నిధి అంగలూరి చిన కొండయ్య, పార్టీ ముఖ్య నాయకులు దువ్వూరు రమేష్ చంద్ర, యడవల్లి మురళి, పేరం రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్రీడా శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కావలి

డాక్టర్ డిఆర్ క్రీడా ప్రాంగణం, జెబి కాలేజీలో డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ అండ్ శాప్ వారి సౌజన్యంతో ఉచిత వేశవి క్రీడా శిక్షణ తరగతులు బుధవారం నుండి ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ వేసవి క్రీడా శిక్షణా తరగతులు ఉదయం 6 నుంచి 8 వరకు మరియు సాయంత్రం 4-30 నుంచి 6-30 గంటల వరకు జరుగుతాయని నిర్వాహకులు డాక్టర్ ఆర్.మాలాద్రి, డాక్టర్ పి.ప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరంలానే ఈ సంవత్సరం కూడా షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, టెన్నిస్, హ్యాండ్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆథ్లెటిక్స్ మే 10వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించబడునన్నారు. ఈ వేసవి శిక్షణా తరగతులను 5 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. వివరాలకు సి.హెచ్.మణికంఠ పి.డి. 9573654484 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.